

# మృగతృష్ణ

– తారక రామారావు

**"శ్రీలత వచ్చింది! త్వరగా ఇంటికి రాండి!" మా శ్రీమతి ఫోన్ చేసింది.**

"అలాగే!"

ఆ క్షణం నుంచీ, శ్రీలత తలపులే, నన్ను వెంటాడాయి.

ఆఫీసులో ఫైళ్ళు చూస్తున్నా, వచ్చిన విజిటర్స్‌తో మాట్లాడుతున్నా, శ్రీలతే గుర్తు కొచ్చింది.

"ఏం? రావ్! పరధ్యానంగా వున్నారు!" అని మా బాస్ అనేదాకా, నాలోని మార్పు అర్థం కాలా!

సాయంత్రం, పెందరాళే ఇంటికి వెళ్దామని ఎంత ప్రయత్నించినా, ఆఫీసు వదిలేసరికి, ఏడు గంటలైంది.

స్కూటర్ మీద ఎంత వేగంగా వెళ్ళినా, ట్రాఫిక్ జాంల వల్ల ఇంటికెళ్ళేసరికి మరో అరగంట.

"ఏమిటి ఇంతాలస్యం?" గేటులోనే శ్రీలత ఎదురొచ్చి నిలదీసింది.

"సదేలే! నువ్వొచ్చావని ఇవ్వాళ త్వరగా వచ్చారు. ఆఫీసరు అయ్యారుగా, అక్కడ ఉద్యోగులను కాల్చుకుతిని, రాత్రి తొమ్మిదింటికిగానీ కొంప చేరరు!" శ్రీమతి అన్నది, శ్రీలతతో!

"బావకు పెద్దతనమొచ్చింది! ఆ విరుబొజ్జ, కళ్ళ క్రింద నల్లని చారలు, నెరసిపోతున్న జుత్తు... నువ్వు చాలా మారావు బావా!"

"నువ్వు కూడా!" అన్నాను శ్రీలతను పరీక్షగా చూస్తూ.

శ్రీలత నవ్వింది.

"జుత్తుకు రంగేస్తున్నావా?"

"ఊ!"

"ఆవిడకేమండి? డాక్టరు! అందుకే చూడండి ఇంకా పదహారేళ్ళ బాలాకుమారిగానే వుంది, యాభయ్యోపడిలో కొచ్చినా!"

నేను, శ్రీలతా, మేడ మీది కెళ్ళి కూర్చున్నాం.

"పైకెళ్ళి, పిచ్చి వేషాలేం వేయకండి! నేను చూస్తూ వుంటాలే!" మా శ్రీమతి హెచ్చరించింది.

శ్రీలత నవ్వి, "నువ్వా మాట అన్నందుకన్నా బావ బుగ్గ కొరికేస్తా!" అంది.

శ్రీలత, నేనూ చాలాసేపు ఒకర్నొకరు చూసుకుంటూ మౌనంగానే వుండిపోయాం!

శ్రీలత అలా నా వేపు చూస్తూనే, తలొంచుకుంది. ఆమె మొహంలో విషాదచ్ఛాయలు కమ్ముకున్నాయి. కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతుండ వచ్చు కూడా. నే చూడకుండా మొహం పక్కకు తిప్పుకుంది.

"మీవారిని కూడా తీసుకొస్తే బావుండేది!" అన్నాను.

"రానన్నారు!"

"పిల్లలు! ఎప్పుడో చిన్నప్పుడు రావడమే! మళ్ళీ రాలేదు. వస్తూ, పోతుంటే పరిచయాలు, బంధుత్వం పెరుగుతుంటుంది."

శ్రీలత సమాధానం చెప్పలేదు. ఆమె అలా ముంచు ముద్దలా వుంటే, నా కెందుకో బాధగా వుంది.

"ప్రయాణం బాగా జరిగిందా!"

"ఊ"

"మీ ప్రాక్టీసు ఎలా వుంది?"

"మూడు పౌండ్లు, ఆరు డాలర్లు!"

ఇలా నా ప్రశ్నలన్నిటికి శ్రీలత ముక్తసరిగానే జవాబు చెప్పసాగింది!

ఆ రాత్రంతా శ్రీలత అన్యమనస్కంగానే వుంది. ఆ సంగతే మా ఆవిడతో చెప్పాను—

"మధ్యాహ్నం వచ్చినప్పుడు... అంతెందుకు మీరొచ్చేదాకా ఇల్లంతా కలయతిరిగింది. పక్కింటి పిల్లలతో అష్టాచెమ్మ ఆడింది. వామన గుంటలు తీసి నన్నాడమని కూర్చుంది. పనివేళ ఆటలేమిటంటే వినదు. మీ అమ్మగారి పక్కలో దూరి, ఆమె చిన్ననాటి కబుర్లన్నీ విన్నది" అని చెప్పింది.

శ్రీలత, ఇంతగా మునగదీసుకోటానికి కారణమేమిటి!

ఆలోచిస్తూ ఆ రాత్రి నిద్రపోలా చాలా సేపు!

అప్పారావు, అంటే శ్రీలత తండ్రి, మా అమ్మకు పినతల్లి కొడుకు. అప్పారావు చేసేది ప్లీడరీ గుమాస్తా. అయితేనేం, గ్లాస్కో పంచె, ఖద్దరు లాల్చీ, నల్లకళ్ళద్దాలు, ఆకు చెప్పులు వీటితో షోకిల్లారాయుడిలా జీవితం గడిపాడు. పిత్రార్జితమైన ఇల్లు వుండేది. కోర్టు లావాదేవీల్లో మతలబుల్లో, తిమ్మిని బమ్మిని చేయగల సమర్థత వుండడంచేత సంపాదన బాగానే వుండేది.

ఆ రోజుల్లో అంటె నా చిన్నతనంలో వాళ్ళింట్లో కుక్క బొమ్మగల గ్రాంఫోన్ వుండేది. తొక్కుడు హార్మోనీ వుండేది. కుంపటి మీద అన్నం వండుకునేవారు. లాగుడు రిక్షా మీద సినిమాకు, సర్కస్‌కు, ప్రయాణంబడితే, రైల్వే స్టేషనుకు, భార్యాభర్తలు వెళ్ళావారు.

మా అత్తయ్య, రోజూ ఉభయ సంధ్యలా కాఫీ కంచు గ్లాసులో ఊదుకుంటూ తాగేది. ఏ పూలు అమ్మకాని కొస్తే, ఆ పూలు కొని ముచ్చట ముడిలో తురుముకుని, అలంకరించు కుని, ముచ్చటగా వుండేది. మా ముట్టాలలో, మా అత్తయ్యను, చాటుమాటుగా 'భోగం పాప' అనడం కద్దు.

మావయ్య — అత్తయ్య, అలా చెట్టాపట్టా లేసుకుని, చిలకా-గోరింకల్లా వుంటె, వాళ్ళ మా ముట్టాలని చెప్పకోవడం, వాళ్ళింట్లో కొత్తగా వచ్చే మంచాలు, దుప్పట్లు, గిన్నెలు, కుర్చీలు, గ్రాంఫోన్ గురించి పదిమందికీ చెప్పకోవడం, మాకో హోదాగా వుండేది.

సాయంత్రం పూట, మా నాన్న బుజాల మీద కూర్చుని, గ్రాంఫోన్ వినడానికి, మావయ్య వాళ్ళింటికి వెళ్ళడం, ఏనుగెక్కినంత సంబరంగా వుండేది.

అప్పారావు మావయ్యకు, వయఃపరిపాకం తగ్గాక, శ్రీలత పుట్టింది.

శ్రీలతను అపురూపంగా పెంచారు.

స్కూలులో చేర్చడం ... పెద్ద పండగలా చేశారు. లత యస్సెల్సీ పరీక్ష ప్యాసయితే, మావయ్య తెలిసిన వాళ్ళకూ, బంధువులకూ విందు భోజనాలు ఏర్పాటుచేశాడు.

నేను అప్పటికి చిన్న తప్ప ఉద్యోగ ప్రయత్నాలలో వున్నా. మా నాన్న స్కూల్ మాస్టర్‌గా రిటైరయ్యాడు. కనుక నే ఉద్యోగం చెయ్యాలి తప్పదు.

అప్పుడే, శ్రీలతను నా కిచ్చి చేస్తే బావుండు అన్న ఆలోచన మావాళ్ళకుండేది.

మావయ్య దగ్గర డబ్బు, పలుకుబడి వుంది. కనుక శ్రీలత మాయింటి కోడలైతే, ఆర్థికంగా మా కుటుంబం బాగుపడుతుందని నా తల్లిదండ్రుల ఆశ, ఆకాంక్షను.

నేను ఉద్యోగం వేటలో వున్న వూరు వదలి వెళ్ళా. కొన్నాళ్ళు స్కూల్లో టీచరు ఉద్యోగం. కొన్నాళ్ళు కంట్రాక్టరు దగ్గర మేనేజరు ఉద్యోగం. ఇలా నేను జీవితంతో తలపడి. మునిగి తేలుతుండగా

శ్రీలత డాక్టర్ కోర్సులో చేరింది. డాక్టరైంది.

నాకు ప్రభుత్వంలో గుమాస్తా వుద్యోగం వచ్చింది. స్థిరపడ్డాను.

తెగించి మా అమ్మ తమ్ముడింటికి వెళ్ళి శ్రీలత పెళ్ళి ప్రస్తావన తెచ్చింది. మనసులోని మాట చెప్పింది.

మావయ్య మాట్లాడలేదు. అత్తయ్య తెగేసి చెప్పేసిందిట!

"వదినా! శ్రీలత డాక్టరు చదివింది. మరి మీవాడో గుమాస్తా! ఇద్దరికీ బంధుత్వం, వావి వరుసలు ఉండొచ్చు! కానీ బంగారంలా చూసుకున్న దాన్ని, ఓ గుమాస్తా కివ్వలేం! నీవేం అనుకోవద్దు!", అని చెప్పింది.

"నీ మాటా అదేనా?" అని మా అమ్మ తమ్ముడిని నిలదీస్తే, ఆయన మాట్లాడలేదు.

శ్రీలతను చాటుగా పిల్చి, "ఏమ్మా! బావంటే ఇష్టమేనా?" అని మా అమ్మ అడిగింది.

"అదేమిటత్తయ్యా! అలా అడుగుతావు! నాకిష్టమే! కానీ పెళ్ళి చేసుకోను!" అని శ్రీలత సమాధానం చెప్పిందిట.

ఇవన్నీ అన్నవీ, అనుకున్నవీ, నే విన్నవి గాదు.

శ్రీలత పెళ్ళి మరో డాక్టరుతో అయింది. ఇద్దరూ రెక్కలు కట్టుకు వెళ్ళిపోయారు దూర తీరాలకు.

నేను హైదరాబాదులో కాపురం పెట్టి, ఉద్యోగంలో ఒక్కో మెట్టు ఎక్కుతుండగా శ్రీలత, ఆమె భర్త మా ఆఫీసుకు వచ్చారు వెతుక్కుంటూ.

వాళ్ళను చూసి నేను ఆశ్చర్యపోయా! విభ్రమం కలిగింది.

శ్రీలతకు బాబ్డ్ హెయిర్, స్లీవ్‌లెస్ జాకెట్, పెదాలకు లిప్‌స్టిక్, హైహీల్స్, మాటల్లో తెలుగు తక్కువ, ఇంగ్లీషు ఎక్కువ శ్రీలత భర్త రాజారావు, నిత్యాగ్నిహోత్రుడిలా నోట్లో ఇంతలావు చుట్ట, బట్టతల మీద హేట్, చమటలు కారుతున్నా తీయని నెక్ టై, సూటు, ఎప్పుడో రోజులో ఓసారో, మరోసారో, 'యా' అనే మాట!

హోటల్లో దిగారు. హైదరాబాదు చుట్టుపట్ల వున్న చారిత్రిక ప్రదేశాలు చూసి పోవడానికి వచ్చారుట.

"మా ఇంటికి రండి. భోంచేసి వెడుదురుగాని!" అని పిల్చా.

"సారీ! కారం తినలేం, పులుపూ పడదు!

## నమ్మక బలం

అపజయాలు మనిషిని ఎప్పుడూ కృంగదీస్తూనే వుంటాయి. దానికి భాషా భేదం, దేశ భేదం అనేది వుండదు. పన్నెండవ శతాబ్దంలో యుద్ధంలో జపాను చక్రవర్తి అపజయం పొంది మూడు సంవత్సరాలు జైలు శిక్షకు గురి అయ్యాడు. ఆయన గౌతమ బుద్ధుని భక్తుడు. అతను శిక్ష అనుభవించిన మూడు సంవత్సరాలలో పెద్ద మత గ్రంథాన్ని చూసి, తన రక్తాన్ని సిరాగా మార్చి అలాంటి గ్రంథాన్ని తను రాశాడు. ఈ విధంగా రక్తంతో వ్రాసిన ఈ గ్రంథంలో పదివేల అయిదు వందల పదాలు వున్నాయి. గౌతమ



బుద్ధుని కరుణా కటాక్షం వుంటే తను తిరిగి రాజు కాగలనని ఆశించాడు—చివరకు అలాగే జరిగి అతను రాజై ఇరవై సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు. ఎవరినమ్మకం వారికి బలం అనేది అందుకేనేమో!

— లలితాదేవి

ఓ.కె. మరోసారి'' అంది శ్రీలత.

శ్రీలత పోతూ పోతూ, పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు, బొమ్మలు కొనిచ్చి నా కవి అంటగట్టి వెళ్ళిపోయింది.

ఆ తర్వాత తండ్రిపోయిన నెలకు మళ్ళీ వచ్చింది. అప్పటికే తండ్రి అంత్యక్రియలు పూర్తఘునాయి. తల్లిని ఏం చెయ్యాలీ అన్న సమస్య వచ్చింది.

''మీ అమ్మను నీతో తీసుకపో'' అని సలహా ఇచ్చా!

శ్రీలత మాట్లాడలేదు.

''నే వెళ్ళి ఊరుగాని ఊరు, దేశంగాని దేశంలో ఏం చేస్తా! ఇక్కడే ఓ గదిలో వుంటా'' అని మా అత్తయ్య అంది.

శ్రీలత దానికీ మాట్లాడలేదు.

''అదేమిటి వదినా, దిక్కులేని దానిలా ఒంటరిగా వుండడం దేనికి! తీసుకెడితే కూతురితో వెళ్ళు. లేదా మాతో పాటు మా ఇంట్లోనే వుండు. నీ వొక్కదానివీ మాకేం బరువు గాదు'' అని మా అమ్మ అన్నది.

శ్రీలత వెడుతూ ''బావా చాలా థాంక్స్! మా అమ్మను ఏం చెయ్యాలా అని చాలా వర్రీ అయ్యా! నేను డబ్బు పంపిస్తా. ఆమె పోషణ భారం నీదే!'' అనన్నది.

అన్నట్లుగానే శ్రీలత డబ్బు పంపించింది. నాకు డబ్బు అవసరమూ వుంది; కుటుంబం పెరగడం వల్ల.

''డబ్బు తీసుకోకురా! ఒక్కదానికి ఇంత అన్నం పెట్టలేనంత లేమిలో లేము. అయినా వదిన పరాయిదేం కాదు! ఒక్క కడుపున పుట్టక పోయినా వాడు, నేను ఒక తల్లి పిల్లల్లాగానే పెరిగాం!'' అని మా అమ్మ అంది. మా అత్తయ్య మాట్లాడలేదు.

మా మావయ్య పోయాక మా అత్తయ్యలో చాలా మార్పు వచ్చింది. ఒంటరిగా, దిగులుగా జీవితం అంటే అనాసక్తంగా వుండి పోయింది ఎవ్వరితోనూ మాట్లాడేది గాదు. గదిలో కొంగు పరచుకుని సగం నిద్ర, సగం మెళకువతోనే జీవితం గడిపింది.

''వదినా! పోయిన వాళ్ళు అదృష్టవంతులు వాళ్ళ కోసం దిగులుపడి చేయగలిగిందేముంది. లే లేచి అన్నం తిను. గుళ్ళో పురాణం చెబుతున్నారట పోయొద్దాందా!'' అని మా అమ్మ ఆమెకు అనునయ వాక్యాలు చెబుతుండేది.

కానీ అత్తయ్య ఎక్కువ రోజులు బ్రతకలేదు. ఓ విధంగా చెప్పాలంటే స్వచ్ఛంద మరణాన్ని ఆహ్వానించి దానికై తపించి వెళ్ళిపోయింది.

తల్లి మరణానికి శ్రీలత వచ్చింది కొడుకునీ, కూతుర్నీ తీసుకుని. అప్పటికి మా అత్తయ్య కళ్ళు తెరచి చూస్తున్నా మన స్పృహలో లేదు.

బికినీలో వున్న ఏపుగా పెరిగిన మనవరాల్నీ, వయస్సుకు మించి పెరిగిన శరీరంతో వున్న మనవడినీ చూసి గుర్తు పట్టిందో లేదో తెలియదు.

మా అత్తయ్య అంత్యక్రియలు అయ్యేవరకూ శ్రీలత పిల్లలు, రోజూ గొణుగుతూ "వెళ్ళిపోదాం మమ్మీ'' అని గొడవ చేశారు. వాళ్ళకు ఇక్కడి ఇల్లు, తిండీ, ఆచారాలు, వాతావరణం ఏవీ నచ్చలేదు. సముద్రపు చేపలు ఎడారిలో కొచ్చినట్లు ఫీలయ్యారు.

శ్రీలత వెళ్ళిపోయింది పిల్లలతో. వెడుతూ తల్లి మెడలోని బంగారపు మూడు పేటల గొలుసు మా ఆవిడకిచ్చింది.

''ఇదన్నా తీసుకో అక్కా! ఆమెన్ని ఇన్నాళ్ళూ పోషించిన దానికి ఇది ఖరీదుగా ఇస్తున్నాననుకోకు!


The high-flavour, low-fat cooking aide




Saheli non-stick cookware is known for excellence of design, craftsmanship and cooking ease. What's more, while Saheli retains the natural attributes of your food, it eliminates the unwanted elements harmful to health.

- Coated with three layers of the toughest, reinforced coating imported from America.
- 12 months' guarantee.
- Heavy-gauge aluminium base for quick and even distribution of heat.

Marketed by :
**SAHELI MARKETING**
2, Prakash Building,
Near Chhabildas Girls High School,
Senapati Bapat Marg, Dadar (W),
Bombay 400 028. Tel. No.: 430 0043.

**Saheli** Non-Stick Cookware... A housewife's truly dependable friend.

THUMBPRINT 60790

**DISTRIBUTOR FOR TWIN CITIES & TELANGANA : Sri Marketing Corporation,** 4-1-912/7, 1st Floor, Parsi Lane, Tilak Road, Abids, Hyderabad- 500 001 Tel: 230992. **DISTRIBUTOR FOR COASTAL ANDHRA & RAYAL SEEMA: Mahalaxmi Enterprises,** 11-45-18, TavvavariStreet, Vijayawada- 520 001, Tel: 64645.

**గమనిక**

సకాలంలో వ్రాతప్రతి అందని కారణంగా ఈ పంచికలో 'అజ్ఞాతి' సీరియల్ ప్రచురించలేక పోతున్నాం.

– ఎడిటర్

అని చెప్పి ఇచ్చిపోయింది.

'మీ అమ్మాయికి ఇవ్వరాదూ!" అనన్నది ఆవిడ.

"దాన్ని చూశావుగా! అది మనలా ఆడపిల్లలా పెరగలా! ఈ సొమ్ములు వేసుకోదు!" అన్నది శ్రీలత.

అలా వెళ్ళిన శ్రీలత మళ్ళీ ఇప్పుడే రావడం. అప్పటికీ ఇప్పటికీ శ్రీలతలో భౌతికంగా చాలా మార్పు వచ్చింది. ప్రవర్తనలో తేడా వుంది.

ఏనాడూ హోటల్లో తప్ప దిగని శ్రీలత ఈసారి ఇంటి కొచ్చింది. మాతో పాటు పీట మీద కూర్చుని అన్నం తిన్నది. అంతే గాదు మొహాన కుంకుమ బొట్టు పెట్టుకుని జుత్తు ముడేసుకుని పూలు తురుముకుంది. మా ఆవిడ చీర కట్టుకుని, స్లీవ్ లెస్ జాకెట్‌కి బదులు మామూలు జాకెట్ వేసుకుని కొత్తగా తమాషాగా వుంది.

ఈ మార్పు దేనికో? ఎందుకో?

"శ్రీలత పుణ్యక్షేత్రాలు చూస్తుందిట! మిమ్మల్ని తోడు పంపించమని అడిగింది"

"నువ్వేమన్నావు?"

మా ఆవిడ నా వేపు చూసి నవ్వి "మీ మనసులో ఏముందో చెప్పరాదూ!" అని ప్రశ్నించింది.

నే మాట్లాడలేదు. ఎగదీస్తే బ్రహ్మ హత్య! దిగదీస్తే గో హత్య!

"మీ శీలం మీద నాకేం అపనమ్మకం లేదు. వెళ్ళిరండి" అని "మీకో సంగతి తెలుసా?' అనడిగింది.

"ఏమిటది?"

"బావగారికి ఆరోగ్యం బాగోలేదట!"

"నిజమా?"

"మాటల్లో చూచాయగా గ్రహించా!"

"ఏం జబ్బో?"

"శ్రీలత ఇదీ అని నాకు చెప్పలేదు! కానీ ఆయన పరిస్థితి బాగోలేదని మాత్రం గ్రహించా! భారత దేశంలోని దేవుళ్ళనందరినీ ప్రార్థిస్తుందేమో–తన భర్త ఆరోగ్యం కుదుట పడేలా చేయమని!"

మా ఆవిడ చెప్పింది నిజమో కాదో తెలియదు. శ్రీలత ఇన్నిసార్లు వచ్చినా తన కుటుంబ మంచి చెడ్డలు ఏవీ చెప్పేది గాదు.

ఆమె మాటల్లో, అప్పుడప్పుడు ఉత్తరాల్లో వ్రాసే విషయాల బట్టి గ్రహించింది–

ఆర్థికంగా శ్రీలత కుటుంబం చాలా వున్నత స్థితిలో వుంది. ఇల్లుంది కార్లు న్నాయి. సంపాదన వుంది. జీవితం అన్నీ అమర్చిన డైనింగ్ టేబుల్!

కొడుక్కి అంతగా చదువురాలేదు. తండ్రిని బెదిరించి డబ్బు తీసుకుని ఆదేశం ఈ దేశం తిరుగుతూ వుంటాడట!

శ్రీలత కూతురు అక్కడే వేరే దేశస్తుడిని పెళ్ళి చేసుకుని కొన్నాళ్ళు కాపురం చేసి విడాకు లిచ్చేసి స్వతంత్రంగా ఉద్యోగం చేసుకుంటున్నది

ఇవన్నీ పూర్తి నిజాలు కావు. ఊహాజనిత చిత్రాలే!

వీటన్నిటి కారణంగా శ్రీలత భర్త జబ్బు పడ్డాడా? ఏమో?

శ్రీలతతో నేను వెళ్ళక తప్పలేదు. సాధారణంగా శ్రీలత వచ్చినప్పుడు వున్నన్నాళ్ళూ టూరిస్ట్ కారు మాట్లాడుకుని తిరిగేది. అలానే అనుకున్నా.


కానీ శ్రీలత బస్సుల్లో, రైలులో ప్రయాణం

కారుని ఒంటిచేత్తో చాలా వేగంగా డ్రైవ్ చేస్తున్నాడు రమేష్.

"రెండో చెయ్యి కూడా ఉపయోగించు ప్లీజ్" అంది పక్కనున్న ప్రియురాలు.

"నాకూ ఉపయోగించాలనుంది డియర్ కానీ డ్రైవ్ చెయ్యడం కష్టమౌతుందని ఆలోచిస్తున్నానంతే" చెప్పాడు రమేష్.

– గొల్లపూడి శైలజ




చేద్దామని పట్టు బట్టింది.

వెధవ రైలు, బస్సు ప్రయాణం నాకు విసుగు. అయినా ఇక్కడ తెల్లారి లేస్తే ప్రయాణా లన్నీ వాటిమీదే. కారులో సరదాగా తిరగాలన్న కోరిక తీరనందుకు బాధపడ్డా.

హైదరాబాదు నుంచి యాదగిరి గుట్ట అక్కడ దేవదర్శనం ఓ రోజు పట్టింది. అక్కడి నుంచి ప్యాసింజరు రైలులో విజయవాడ ప్రయాణం. ఆ రైలు కదులుతున్నదో ఆగిందో ఆగిన చోట అది స్టేషనో, లేక సిగ్నల్ ఇవ్వలేదో తెలియకుండా రైలు కదులుతూ ఆగుతూ సాగింది. మర్రోజు ప్రొద్దుటకు విజయవాడ చేరాం. రైలులో భక్తి పాటలు పాడే కుష్టు వాళ్ళు, స్ఫోటకం వచ్చి కళ్ళు పోయిన బిచ్చగాళ్ళు, రెండు కాళ్ళూ లేక దేకుతూ వచ్చి కంపార్ట్‌మెంట్ ఊడ్చేవాళ్ళు, వేరుశనగ కాయలు, ద్రాక్ష, అరటి కాయలమ్మేవాళ్ళు, సోడాలు అమ్మేవాళ్ళు – ఇలా వీరందరినీ పలుకరించి కొని, ధర్మం చేసి విజయవాడ చేరేదాకా శ్రీలత కాలక్షేపం చేసింది చిన్నపిల్లలా!

నేను ఖాళీగా వున్న బెర్త్ మీద పడుకున్నా.

విజయవాడ చేరేసరికి ఇల్లు కాలిన వాళ్ళు, వంటి గుడ్డలతో మిగిలినట్లుగా మా అవతారాలు మారాయి.

హోటల్లో రూం తీసుకున్నాం. ఏ మట్టా లింటికీ పోయే ందుకు శ్రీలత అంగీకరించలేదు.

కనక దుర్గాదేవికి శ్రీలత కుంకుమ పూజ చేయించింది. పూజ జరిగినంతసేపూ శిలా ప్రతిమలానే కూర్చుంది శ్రీలత.

విజయవాడ కృష్ణానది వడ్డున కూర్చున్నాం. శ్రీలత కొబ్బరి చిప్ప పగలగొట్టి నోటితో పీక్కుని కొబ్బరి తిన్నది.

"మరీ చిన్న పిల్ల వవుతున్నవ్" అన్నా ఆమె రూపం, చేష్టలూ చూసి.

"అలా అయితే ఎంత బావుండు బావా?" అంది శ్రీలత. అప్పుడామె గొంతు జీర బోయింది.

మంగళగిరి చూసుకుని అన్నవరం వెళ్ళాం. రైలులోనే.

స్టేషను నుంచి గుర్రపు బండిలో కొండ దగ్గరకు వెళ్ళాం.

ఆ రాత్రి శ్రీలత నన్నో కోరిక కోరింది.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

"ఏమిటో చెప్పు"

"తీరా చెప్పాక వెనక్కు తగ్గుతావేమో?"

శ్రీలత ఏం కోరుకుంటుంది?

"నా చేతిలో చెయ్యేసి ఒట్టు వెయ్యి!"

ఒట్టువేశా! శ్రీలత ప్రవర్తన నాకు చాలా విచిత్రంగా తోచింది.

"రేపు స్వామి వారికి సత్యనారాయణ వ్రతం చేయిస్తున్నా! నాతోపాటు పీటల మీద కూర్చో!"

ఏమిటి శ్రీలత ఉద్దేశ్యం! మనిషిలో ఇంత మార్పెందుకు వచ్చింది! జీవితంలో ఆమె ఏం పోగొట్టుకుని, దాన్ని పొందటానికిలా ప్రయత్నిస్తున్నదీ?

ఆ రాత్రంతా ఆలోచించా! సమాధానం దొరకని ప్రశ్నే అయింది.

శ్రీలత తెల్లవారు ఝామునే లేచి, తలారా స్నానం చేసింది. పట్టుచీర కట్టుకుంది. మొహమంతా పసుపు రాసుకుంది. కాళ్ళకూ రాసుకుంది.

పట్టాలు, మెట్టెలు పెట్టుకుంది.

ఆమె నా అవతారంలో చూస్తే, శ్రీలత నెవరూ డాక్టరని గానీ, ఇంగ్లాండ్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నదని గానీ చెప్పినా నమ్మరు.

"ఈ పట్టుచీర ఎక్కడిది?"

"అక్కయ్యనడిగి తెచ్చా! నీకూ పట్టు బట్టలు తెచ్చా! స్నానం చేసి తయారవు"

తప్పలేదు. శ్రీలత భర్తగా, పీటల మీద కూర్చుని సత్యనారాయణ వ్రతం చేశా!

కానీ నా మనసు దేవుడి మీద లేదు. శ్రీలత ఎందుకిలా ప్రవర్తిస్తున్నదీ అన్నదే ఆలోచన.

శ్రీలత ఎంతో ఆనందంగా, ప్రపంచాన్ని గెల్చినంత ఆనందంగా వుంది.

ఆ రాత్రి నిలదీశా నిజం చెప్పమని.

"బావా! నే వెళ్ళేముందు అన్నీ చెబుతా! ప్లీజ్ నా ఆనందాన్ని పాడు చెయ్యకు!" అని బతిమిలాడింది.

సింహాచలం, శ్రీకూర్మం, తిరుపతి, శ్రీశైలం అన్నీ చూసి, హైదరాబాదు చేరేసరికి పది రోజులు పట్టింది.

ఇంటికి వెళ్ళగానే మా ఆవిడ నన్ను మేడ మీదకు తీసుకుపోయి -

"మీ రెళ్ళాక ఇంగ్లాండ్ నుంచి మెయిల్ వచ్చింది. మీరెక్కడ వున్నారో తెలియక ఇన్నాళ్లా గిజగిజ లాడుతున్నా!"

కేబుల్ చదివా!

"శ్రీలతకు చెబుతారా!" మా ఆవిడ అడిగింది.

"వద్దు! ఇలాంటిదేదో వుందని నేను ఊహించా! ఈ వార్త తెలియనట్లు వుందాం! ఎలాగూ మరో వారంలో వెడుతోందిగదా!"

శ్రీలత మరో వారం మాత్రమే వుంది. ఇంట్లో వారందరికీ గుడ్డలు తెచ్చింది.

మా అమ్మకు చీర పెట్టి "అత్తయ్యా! దీర్ఘ సుమంగళిగా దీవించు" అనడిగింది.

"నీకేమే, బంగారు పిచ్చికవు. మేడలు, కార్లు, డబ్బు, పిల్లలు, దీర్ఘ సుమంగళిగా బతుకమ్మా. మనుమలు మనవరాళ్ళను ఎత్తుకో! అమ్మాయ్! మీ నాన్న, అమ్మా పొయ్యారని రాకుండా వుండకు. నే బతికున్నంత కాలం, అప్పుడప్పుడు వస్తుండమ్మా!" మా అమ్మ మాటలకు శ్రీలత చలించి పోయింది. ఆ రోజంతా డల్‌గా, మూడీగా వుండి పోయింది.

ఆ సాయంత్రం "బావా! నీకెందరు మనవలు, మనుమరాండ్రు!" అనడిగింది.

చెప్పా!

"నా కోసం, వాళ్ళందర్నీ పిలిపించు! ప్లీజ్!" అనడిగింది శ్రీలత

"అమ్మాయి, మనమరాళ్ళంతా తాతయ్యా అని ఆయన్ని పట్టుకు వదలరు! మనవలు, అదేం విచిత్రమో, వాళ్ళకు బామ్మ కావాలి!" అని మా ఆవిడ చెప్పింది.

"మీరు అదృష్టవంతులు!" అన్నది శ్రీలత.

"ఏం అదృష్టమో! అందరూ వస్తే ఇల్లు చాలదు. పైగా నాకు చేసే ఓపిక లేదు. అందుకే కొడుకులు, ఊళ్ళోనే వేరే ఇళ్ళు అద్దెకు తీసుకు వుంటున్నారు." మర్రోజుకు నా మనవలు, మనవరాళ్ళు పొలోమని వచ్చేశారు.

ఇల్లంతా ఒకటే సందడి. కుర్చీలు పెట్టిన చోట వుంచరు. కాగితాలు, గ్లాసులు, బొమ్మలు, ఏడుపులు, ఆటలు... ఇల్లంతా పీకి పందిరేయసాగారు.

శ్రీలత వాళ్ళందర్నీ వెంటేసుకుని, బజారు కెళ్ళింది. బొమ్మలు, గుడ్డలు కొన్నది. అందరితోటీ ఫోటోలు తీయించుకుంది. వాళ్ళతో వారం రోజులు గడిపేసింది.

పిల్లలకు నీళ్ళు పోయడం, తలలు దువ్వడం, పౌడరు అద్ది, డ్రస్ వేసి, పాలు పట్టడం, అన్నాలు పెట్టడం, కథలు చెప్పడం, ఒకటేమిటి, శ్రీలత ఆ వారం రోజులూ వాళ్ళల్లో కల్సిపోయింది.

శ్రీలతకు తోడుగా బొంబాయి వెళ్ళి విమానం ఎక్కించా.

ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో చటుక్కున నా కాళ్ళకు నమస్కరించి, "బావా! నా రాకవల్ల, నా చేష్టలవల్ల నీకిబ్బంది, కష్టం కలిగితే క్షమించు" అని ఏడ్చేసింది.

"మరీ సెంటిమెంటల్ ఫూల్‌వి కాకు. నీకేం శ్రీలతా! కొడుకు, కోడలూ వున్నారు. సంపద వుంది. క్షేమంగా వెళ్ళి లాభంగా రా! వెళ్ళగానే వుత్తరం వ్రాయి!"

శ్రీలత వెడుతూ, వెడుతూ నాకో కవరిచ్చి, 'ఇంటికి వెళ్ళాక చూసుకో!" అని వెళ్ళిపోయింది.


శ్రీలత ఇంగ్లాండ్ వెళ్ళాక... అక్కడి పరిస్థితులు, ఎదుర్కొనే సమస్యలు ఊహించడం నావల్ల కాలేదు. ఉత్తరం తిసి చూశా!

ఒక ఆవు మూతిని ఎద్దు ఆప్యాయంగా నాకుతోంది. అది చూసి శేఖర్ ఇలా అన్నాడు.

"నాక్కూడా అలా చెయ్యాలనుంది రేవతి' అన్నాడు ఆశగా ఆమె పెదవుల వంక చూస్తూ.

"చెయ్యి. ఎవ్వరూ ఏమీ అనరు. అది మా ఆవే" చెప్పింది రేవతి.

- గొల్లపూడి శైలజ




కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంటు

"బావా!

నా ప్రవర్తన, నీకు విభ్రమం కలిగించి వుండవచ్చు! సహజం. మా అమ్మ, మా నాన్న పొయ్యాక, ఎంత దయనీయమైనస్థితిలో శేషజీవితం గడిపిందో నాకు తెలుసు.

నాదీ అదే పరిస్థితి బావా! ఎడారిలో వంటరి ప్రయాణమైంది నా బ్రతుకు.

ఆయన ఏక్షణంలోనైనా పోవచ్చు. తాగి, ఆయన లివర్ పంక్చరైంది. అందుకు తోడు హార్ట్ ప్రాబ్లెం! కొడుకు ఎదిగి ఎందుకూ కొరగాకుండా పోయాడని ఆయనకు దిగులు. పైకి చెప్పరు. ఇక నా కూతురు, అది స్వేచ్ఛా జీవితానికి అలవాటు పడ్డది.

ఇవన్నీ ఎవరికి చెప్పకోను!

అందుకే మీ ఇంటికి వచ్చా! సేద తీర్చుకున్నా! చాలు!

నా కుటుంబాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తా. ఇన్నాళ్ళూ నాకు భగవంతుడి అవసరం రాలేదు. నేను గుర్తించలేదు కూడా.

కానీ ఒంటరిగా జీవితంతో పోరాడలేక, దేవుడి చేయూత కోసం వచ్చా! అందుకే గుళ్ళూ, గోపురాలూ సందర్శించింది.

బావా!

జీవితంలో గెల్చి, విజయం సాధిస్తే మళ్ళీ కనుపిస్తా. లేదా ఇదే అంతిమ వీడ్కోలు!

సెలవు

నీ శ్రీలత

ఉత్తరం చదివాక నాకు దుఃఖం ఆగలేదు. అన్నీ తెలిసీ, ఆమెను ఇంగ్లాండ్ పంపాను. నా పాపానికి ప్రాయశ్చిత్తం లేదు.

భర్త పొయ్యాడని, కొడుకు మాదక ద్రవ్యాల కేసులో జైలుపాలయ్యాడని, ఆమెకు చెప్పక పోవడం -

నా తప్పే! తెలిసి చేసిన తప్పు.

●

**సవరణ**

ఉబ్బవ వివాశిణి హైదరాబాద్ చేప మందు తేది 4-10-91 'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో ప్రచురించిన ప్రకటనలో మృగశిరాకార్తె బదులు "చిత్త కార్తె" అని చదువుకొనవలెను.

— ఎస్.కె. వలీ

